**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : ఆగష్టు 18, 2017.**

ప్రచురణార్ధం/ప్రసారార్ధం :

## అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

అగ్రిగోల్డ్ బాధితుల సొమ్మును వెంటనే చెల్లించాలని కోరుతూ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం (అగ్రిగోల్డ్ కస్టమర్స్ & ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్) ఈ నెల 16 నుండి నిర్వహిస్తున్న చైతన్య యాత్రకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నది.

మార్చిలో జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళన సందర్భంగా ముఖ్యమంత్రి 120 రోజుల్లోపు బాధితులకు డిపాజిట్లు చెల్లిస్తామని, ఆత్మహత్యలు చేసుకున్న బాధితులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తామని అగ్రిగోల్డ్ ఆస్తుల వేలాన్ని వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటికీ అవేమీ ఆచరణకు నోచుకోలేదు. గత నాలుగు మాసాల్లో 35 మంది బాధితులు ఆత్మహత్యలపాలయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవడానికి బాధితుల సంఘం శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు యాత్ర తలపెట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించడానికి పూనుకొని ఆందోళనను నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాం. వెంటనే చర్చలకు పిలవాలి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి